# విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా “ శ్రీ ప్రస్థానం దినపత్రికలో “ పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386 85220 22029**

**Land Line No : 08517 224194**



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక



తెలంగాణ - శ్రీ ప్రస్థానం

Call : 8522022029, 9491628386



కర్నూలు సంపుటి : 03 సంచిక : 340 | శుక్రవారం 08-03-2024 | పేజీలు :04 | వెల:రూ.2.00


# అభివృద్ధి కోసం మెట్టు దిగడంలో తప్పు లేదు: రేవంత్



### ఎన్నికలప్పుడే రాజకీయాలు. తరువాత అభివృద్ధే మా లక్ష్యం
### గత ప్రభుత్వం కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రాజెక్టును పక్కనబెట్టింది
### మేం అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించాం
### ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలి
### కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతాం

హైదరాబాద్: రాజీవ్ రహదారిపై ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డి గురువారం శంకుస్థాపన చేశారు. సికింద్రాబాద్‌లోని అల్వాల్ టిమ్స్ (ఎటూ) సమీపంలో సీఎం భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.రాజీవ్ రహదారిపై 11 కిలోమీటర్ల పొడవుతో 6 లేన్లతో భారీ ఎలివేటెడ్ కారిడార్‌ను నిర్మించనున్నారు. రూ. 2,232 కోట్లతో ఈ పనులను చేపట్టనున్నారు. ఈ కారిడార్ పూర్తయితే.. హైదరాబాద్ నుంచి సిద్దిపేట, కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్ వైపు వెళ్లే వారికి ప్రయాణం సులభం కానుంది. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. ఎలివేటేడ్ కారిడార్ పూర్తయితే మేడ్చల్ ప్రాంతం అభివృద్ధి చెందుతుందన్నారు. దీని ద్వారా మేడ్చల్, కుత్బుల్లాపూర్, కరీంనగర్, ఆదిలాబాద్ ప్రయాణం సులభతరం అవుతుందన్నారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఘర్షణతో ఈ ప్రాజెక్టు ఆలస్యమైందని రేవంత్ విమర్శించారు. ప్రజల అవసరాన్ని మర్చిపోయి గత ప్రభుత్వం కేంద్రంతో గిల్లికజ్జాలు పెట్టుకుని ప్రాజెక్టును పక్కనబెట్టిందని మండిపడ్డారు. తాము అధికారంలోకి రాగానే కేంద్రంతో మాట్లాడి సమస్యను పరిష్కరించామని చెప్పారు. ప్రధాని మోదీని, రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసి ప్రాజెక్టు అవసరాన్ని వివరించామని చెప్పారు.భైముల కేటాయింపు, చాంద్రాయణగుట్ట రక్షణశాఖ భూముల లీజ్ రెన్యూవల్ చేయకుండా గత ప్రభుత్వం జాప్యం చేసిందన్నారు సీఎం రేవంత్. తమ ప్రభుత్వమే అధికారులతో సమీక్షించి రక్షణ శాఖకు భూములు అప్పగించామని తెలిపారు. కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించడంతో కేంద్రం రాష్ట్రానికి సహకరించిందన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ దిక్కుమాలిన విధానాలతో ప్రజలకు శిక్ష పడిందని దుయ్యబట్టారు.'ఈ ఎలివేటేడ్ కారిడార్ ఉత్తర తెలంగాణ అభివృద్ధికి ముఖద్వారం. ఉత్తర తెలంగాణ అభివృద్ధి చెందాలంటే ఎలివేటేడ్ కారిడార్ పూర్తవ్వాలి. ప్రజల అవసరాల కోసమే ఒక మెట్టు దిగా.. రాజకీయాల కోసం కాదు. అభివృద్ధి కోసం మెట్టు దిగడంలో తప్పు లేదు. బీఆర్ఎస్ పాలనలో హైదరాబాద్‌లో ఏదైనా ఒక శాశ్వత అభివృద్ధి చేశారా? ఈ నగరంలో ఏదైనా అభివృద్ధి జరిగిందంటే అది కాంగ్రెస్ పాలనలోనే. కేసీర్ హయాంలో గంజాయి, డ్రగ్స్, పబ్బులు తప్ప ఏం రాలేదు.అభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ కేంద్రాన్ని అడుగుతూనే ఉంటాం. కేంద్రం సహకరించకపోతే కొట్లాడుతాం. ఈ నగరాన్ని అంతర్జాతీయ నగరంగా అభివృద్ధి చేస్తాం. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు. ఎన్నికలు ముగిశాక అభివృద్ధి మా లక్ష్యం. రాబోయే రోజుల్లో కంటోన్మెంట్ ప్రాంతాన్ని కూడా అభివృద్ధి చేస్తాం. మా పోరాటం ఫలించిందని కేటీఆర్ అంటుండు.. ఏం పోరాటం చేసిండు. ట్విట్టర్‌లో పోస్టులు పెట్టుడా?మేం అనుమతులు తీసుకొస్తే ఆయన పోరాటం అని చెప్పుకుంటుండు.ఈ వేదికగా కేటీఆర్‌కు నేను సూచన చేస్తున్నా. హైదరాబాద్ నగర అభివృద్ధి కోసం ఇందిరా పార్కు వద్ద కేటీఆర్ ఆమరణ దీక్ష చేయాలి. కేటీఆర్ చచ్చుడో అభివృద్ధికి నిధులు వచ్చుడో తేలే వరకు దీక్ష చేయాలి. ఆయన దీక్షకు దిగితే మా కార్యకకర్తలే ఆయన్ను కంచె వేసి కాపాడుతారు.' అని రేవంత్ పేర్కొన్నారు.

## నా నెక్ట్స్ మిషన్ 'వెడ్డింగ్ ఇన్ ఇండియా': శ్రీనగర్‌లో ప్రధాని మోదీ ప్రకటన



శ్రీనగర్: ఆర్టికల్ 370ను రద్దు చేసిన తర్వాత.. శ్రీనగర్‌లో ఇవాళ తొలిసారి ప్రధాని నరేంద్ర మోదీ పర్యటించారు. బక్షి స్టేడియం వేదికగా 'వికసిత్ భారత్ వికసిత్ జమ్మూకశ్మీర్' కార్యక్రమంలో రూ.6,400 కోట్లకు పైగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం బీజేపీ ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ప్రసంగించారు.అద్భుతమైన శ్రీనర్ ప్రజల తాను ఒకడిగా ఉన్నందుకు సంతోషంగా ఉందని, వారి మనసులు గెలుచుకునేందుకు తాను శ్రీనగర్ వచ్చినట్లు తెలిపారు. ఆర్టికల్ 370 రద్దు తర్వాత కశ్మీర్‌కు పర్యాటకుల తాకిడి పెరిగిందని తెలిపారు. 2023లో కశ్మీర్‌లో 2 కోట్ల మంది పర్యటించారని పేర్కొన్నారు. తన నెక్ట్స్ మిషన్ 'వెడ్డింగ్ ఇన్ ఇండియా' అని.. వెడ్డింగ్ డెస్టినేషన్ హబ్‌గా జమ్మూకశ్మీర్‌ను తయారు చేయబోతున్నామన్నారు.ప్రపంచ నలుమూలల నుంచి సెలబ్రిటీలు జమ్మూకశ్మీర్‌కు తరలివస్తున్నారన్నారు ప్రధాని మోదీ. జమ్మూకశ్మీర్ విజయగాథ ప్రపంచాన్ని ఆకర్షిస్తోందని చెప్పారు. కశ్మీర్ సరస్సుల్లో ఎక్కడ చూసిన కమలం పూలు కన్పిస్తాయని..50 ఏళ్ల క్రితం ఏర్పడిన జమ్మూకశ్మీర్ క్రికెట్ అసోసియేషన్ లోగో కూడా కమలమేనని తెలిపారు. బీజేపీ సింబల్ కూడా కమలమేనని అన్నారు.ఆర్టికల్ 370పై కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీలు ప్రజలను తప్పుదోవ పట్టించాయని మండిపడ్డారు మోదీ. ఆర్టికల్ 370తో జమ్మూక్మర్ ఏం లాంభం జరిగిందని ప్రశ్నించారు. కేవలం రాజకీయ కుటుంబాలే 370తో లబ్ది పొందాయని విమర్శించారు. ప్రస్తుతం జమ్మూకశ్మీర్ యువత కొత్త అవకాశాలు అందుకుంటున్నారని, అందరికీ సమాన అవకాశాలు, హక్కులు లభిస్తున్నాయని తెలిపారు.

## ఎమ్మెల్సీల నియామకం చెల్లదు

### ఎమ్మెల్సీలను నియమించే అధికారం కేబినేట్‌దే
### అభ్యంతరాలు ఉంటే తిప్పి పంపాలే తప్ప
### కోదండరామ్, అమీర్ అలీఖాన్‌ల నియామకం చెల్లదు
### గవర్నర్ నిర్ణయాన్ని తప్పుపట్టిన హైకోర్టు

హైదరాబాద్,మార్చి7: ఎమ్మెల్సీల నియామకాలపై తెలంగాణ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వానికి చుక్కెదురైంది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ప్రొఫెసర్ కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను ఉన్నత న్యాయస్థానం కొట్టివేసింది. భారాస ప్రభుత్వం అధికారంలో ఉండగా ఆ పార్టీ నేతలు దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేస్తూ మంత్రిమండలి తీర్మానం చేసింది. దాన్ని గవర్నర్ తమిళిసై గతేడాది సెప్టెంబర్ 19న తిరస్కరించారు. గవర్నర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ వారిద్దరూ హైకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ పరిధి దాటి వ్యవహరించారని, మంత్రిమండలికి ఎమ్మెల్సీలను నామినేట్ చేసే హక్కు ఉంటుందని పిటిషనర్లు పేర్కొన్నారు. భారాస నేతలు దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. అనంతరం రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యాక నామినేటెడ్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, ఆమిర్ అలీఖాన్‌లను రాష్ట్ర ప్రభుత్వం సిఫార్సు చేసి గవర్నర్ వద్దకు పంపింది. రాష్ట్ర మంత్రిమండలి సిఫార్సును అనుసరించి వారి పేర్లను తమిళిసై ఆమోదించారు. అనంతరం కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం కూడా లభించడంతో వారి నియామక ఉత్తర్వులు జారీ అయ్యాయి. అయితే దీన్ని సవాల్ చేస్తూ దాసోజు శ్రవణ్, కుర్రా సత్యనారాయణ మరోసారి హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్‌పై నిర్ణయం వెలువడే వరకూ ఈ నియామకాలు ఆపాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. దీనిపై పిటిషనర్లు, రాష్ట్ర ప్రభుత్వం, గవర్నర్ కార్యాలయం తరఫున న్యాయవాదులు సుదీర్ఘ వాదనల వినిపించారు. వాదనలు విన్న ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన గెజిట్‌ను కొట్టివేస్తూ గురువారం తీర్పు వెలువరించింది. ఎమ్మెల్సీల నియామకంపై ప్రభుత్వం పునఃస మిక్షించుకోవాలని సూచించింది. గవర్నర్ తీసుకున్న నిర్ణయంపై హైకోర్టు అభ్యంతరం తెలిపింది.



మంత్రిమండలి తీసుకున్న నిర్ణయాన్ని గవర్నర్ నేరుగా తిరస్కరించకుండా.. తిరిగి పంపించాల్సిందని కోర్టు అభిప్రాయపడింది. కొత్తగా ఎమ్మెల్సీల నియామక పక్రియ చేపట్టాలని హైకోర్టు ఆదేశించింది. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను సూచిస్తూ గత ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను 2023, సెప్టెంబర్ 19న గవర్నర్ తమిళిసై రిజెక్ట్ చేసిన విషయం తెలిసింది. అయితే, కాంగ్రెస్ అధికారం చేపట్టిన తర్వాత గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరామ్, అమీర్ అలీఖాన్ ల నియమించింది. ఈ నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రావణ్, సత్యనారాయణలు హైకోర్టును ఆశ్రయించారు. గతంలో తాము వేసిన పిటిషన్ పై విచారణ తేలేంత వరకు ఎమ్మెల్సీల నియామకాలను ఆపాలని హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు. ఇరు పక్షాల వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి ఉత్తర్వులిచ్చే వరకు ఎమ్మెల్సీలుగా ప్రమాణం చేయించవద్దని మండలి చైర్మన్ ను ఆదేశించింది. దాంతో కోదండరామ్, అమీర్ అలీఖాన్ ల ప్రమాణ స్వీకారానికి బ్రేక్ పడింది.

## ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువే.. : కేటీఆర్

కరీంనగర్ : నిన్న రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. కాలం మంచిగా కాలేదు.. కరువు వస్తున్నది.. అందరం కలిసి ఎదుర్కొందాం అంటున్నాడు. ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తేల్చిచెప్పారు. కరీంనగర్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ కదన భేరీ సన్నాహక సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.తెలంగాణలోని భౌగోళిక, వాతావరణ పరిస్థితులు, రైతుల దుస్థితి పట్ల కేసీఆర్‌కు పూర్తిస్థాయి అవగాహన ఉంది. కాబట్టే రైతులకు నీళ్లు ఇవ్వాలనే సంకల్పంతో పని చేశారు. గతంలో ఎన్నో ఏండ్లు వరుస కరువు చూశాం. కేసీఆర్ ముందు చూపుతోనే ఆ కరువు మీద సంధించిన బ్రహ్మాస్త్రమే కాళేశ్వరం ప్రాజెక్టు. ఇవాళ కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డలో రిపేర్లు చేసి ఉంటే చొప్పదండి, హుజురాబాద్, కరీంనగర్, మానకొండూరులో ఎండుతున్న పంటలకు ఆ నీళ్లు ఇచ్చే అవకాశం ఉంటుండే. ఈ సన్నాసి రేవంత్ రెడ్డికి మేడిగడ్డ, కాళేశ్వరం, మల్లన్నాసాగర్ అంటే ఎంటో తెల్వదు. చెరువులు నింపుడు తెల్వదు. రైతుల పంటలు కాపాడుడు అంతకంటే తెల్వదు. అందుకే ఇది కాలం తెచ్చిన కరువు కానేకాదు.. కాళేశ్వరం ప్రాజెక్టు ఉన్న తర్వాత కూడా కాంగ్రెస్ తెచ్చిన కరువు అని ఊరురా చెప్పాలి. ఇదే టైంలో కేసీఆర్ ఉండి ఉంటే ఎట్లైనా నీళ్లు తెచ్చి పంటలు కాపాడుతుండే. కేసీఆర్‌ను బద్నాం చేయాలనే ఉద్దేశంతోనే ఎల్ఎండీని ఖాళీ చేస్తున్నారు. భవిష్యత్‌లో కరీంనగర్‌లో కూడా గొంతు ఎండుతది.. డైలీ వాటర్ సప్లయి బంద్ అయితది. కేసీఆర్‌ను బద్నాం చేయడానికి ఇంత చిల్లర రాజకీయం సరికాదు అని కేటీఆర్ మండిపడ్డారు.గతంలో టీడీపీని ముంచిండు.. ఇప్పుడు కాంగ్రెస్‌ను కూడా ముంచేటట్టు ఉన్నారని ముస్లిం సోదరులు భావిస్తున్నారు. మోదీని రేవంత్ పొగడ్తలతో ముంచెత్తారు. ఆత్మగౌరవం కలిగిన ఏ తెలంగాణ బిడ్డ మాట్లాడని, ఒప్పుకొని మాటలు రేవంత్ మాట్లాడారు. రైతుబంధును కాపీ కొట్టి పీఎం కిసాన్ అని పెట్టుకున్నారు. మిషన్ భగీరథను చూసి హర్ ఘర్ జల్, మిషన్ కాకతీయను చూసి అమృత్ సరోవర్ అని పెట్టుకున్నారు. అలా అన్ని రంగాల్లో తెలంగాణ దేశానికి ఆదర్శంగా మారింది. అలాంటి తెలంగాణ మోడల్‌ను కించపరుస్తూ.. గుజరాత్ మోడల్‌ను చేస్తాం ఈ రాష్ట్రాన్ని అని రేవంత్ మాట్లాడుతున్నారు. గుజరాత్ మోడల్ అంటే తెల్లారితే హిందువులు, ముస్లింలు తన్నుకోవడమా..? రైళ్లల్లో పోయేటోళ్లను కాల్చి చంపుడా..? గుజరాత్ మోడల్ అంటే.. అందులో నీకేం నచ్చింది. గుజరాత్ మోడల్‌ను బేకర్ మోడల్, అట్టర్ ఫ్లాఫ్ మోడల్ అని రాహుల్ అంటాడు. అదానీని పొట్టుపొట్టు తిడుతాడు రాహుల్. నువ్వేమో అదానీతో ఆలయబలయ్ చేసుకుంటావ్. దిక్కుమాలిన పనులు చేసిన రేవంత్ ప్రభుత్వం.. 90 రోజుల్లోనే ప్రజాభిమానాన్ని కోల్పోయి ప్రజల్లో పలచన అయింది అని కేటీఆర్ పేర్కొన్నారు.





## 15నుంచి ఒంటిపూట బడులు

### 18 నుంచి టెన్త్ పరీక్షలు
### ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వ విద్యాశాఖ

హైదరాబాద్,మార్చి7 : వేసవి తీవ్రత పెరుగుతున్నందున ఈ నెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. మార్చి 15 నుంచి ఏప్రిల్ 23 వరకు అంటే విద్యా సంవత్సరం ముగిసే వరకు రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాలల్లో ఒంటి పూట బడులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొంది. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12:30 వరకు బడులు నడపాలని స్పష్టం చేసింది.ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు 12:30 గంటలకు మధ్యాహ్న భోజనం పెట్టి పంపించాలని నిర్వాహకులకు ఆదేశాలు జారీ చేసింది. పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ప్రత్యేక తరగతులు యథావిధిగా కొనసాగుతాయని ఉత్తర్వుల్లో పేర్కొంది. పది పరీక్షలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో పాఠశాలలు మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 వరకు కొనసాగుతాయని వెల్లడించింది. ఏప్రిల్ మూడోవారం వరకు ఒంటిపూట బడులు కొనసాగనున్నట్లు విద్యాశాఖ తెలిపింది. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని మధ్యా హ్నం 12.30 గంటలకు అందజేస్తారు. ఈ స్కూళ్లలో ముందుగా మధ్యాహ్నం భోజనం అందజేసి.. ఆ తర్వాత తరగతులు కొనసాగించనున్నారు. 10వ తరగతి పరీక్షలు ముగిసిన తర్వాత..యథావిధిగా ఉదయంపూట తరగతులు నిర్వహించనున్నారని రాష్ట్ర విద్యాశాఖ పేర్కొంది. విద్యార్థుల పరీక్షల అనంతరం వేసవి సెలవులపై ప్రకటన చేయనున్నట్లు విద్యాశాఖ తెలిపింది.

## భారత్‌కు సవాల్ విసిరితే.. దేనికైనా సిద్ధమే: రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు



భారత్– చైనా సరిహద్దు వివాదం నేపథ్యంలో డ్రాగన్ కంట్రీకి గట్టి వార్నింగ్ ఇచ్చారు రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ . భారత్ ఇప్పటి వరకు ఏ దేశంపై దాడి చేయలేదని తెలిపిన కేంద్ర మంత్రి..ఏ ప్రాంతాన్ని కూడా ఆక్రమించుకోలేదని పేర్కొన్నారు. అదే ఒకవేళ ఏ దేశమైన భారత్‌కు సవాల్ విసిరితే.. తాము ధీటైన సమాధానం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. చైనా సరిహద్దులో కొంతకాలంగా ఉద్రిక్తతలు నెలకొన్న నేపథ్యంలో రక్షణమంత్రి ఈ వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యత సంతరించుకున్నాయి.ఈ మేరకు ఓ జాతీయ మీడియా నిర్వహించిన 'ఢిఫెన్స్ సమ్మిట్'లో గురువారం రాజ్‌నాథ్ సింగ్ పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల కాలంలో భారత రక్షణ రంగంలో చోటుచేసుకున్న మార్పులను, అభివృద్ధి వంటి అంశాలపై సైతం చర్చించారు. భూమి, గగనతలం, సముద్రం నుంచి ఎవరైనా భారత్‌పై దాడికి దిగితే తమ బలగాలు ధీటుగా బదులిస్తాయని హెచ్చరించారు. తాము ఏ దేశంపైనా దాడి చేయలేదని.. ఎవరి భూభాగాన్ని అంగుళం కూడా ఆక్రమించలేదన్నారు. కానీ, ఎవరైనా తమపై కన్నెత్తి చూస్తే, తప్పించుకునే పరిస్థితి లేదన్నారు. భారత్‌పై దాడి చేసేందుకు ప్రయత్నిస్తే తగిన సమాధానం చెప్పగలిగే స్థితిలో ఉన్నామని చెప్పారు.2014లో కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, రక్షణ రంగానికి తాము ప్రాధాన్యత పెంచామని కేంద్రమంత్రి తెలిపారు. ముఖ్యంగా రక్షణ రంగంలో ఆత్మనిర్భరతను (స్వయంశక్తి) ప్రోత్సహించామని, స్వదేశీ ఉత్పత్తితోపాటు రక్షణ పరికారల ఎగుమతి, సైనిక ఆధునికీకరణపై దృష్టి సారించామని చెప్పారు.దీని వల్ల భారతదేశ రక్షణ వ్యవస్థ మరింత పటిష్టమైందని పేర్కొన్నారు.

## పాతబస్తీ మెట్రోకు నేడు శంకుస్థాపన

### సిఎం రాకతో భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

హైదరాబాద్,మార్చి7: పాతబస్తీ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న మెట్రోరైలు పనులకు మోక్షం కలగనుంది. ఆ పనులకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈమేరకు ఫారూఖ్‌నగర్ వద్ద బల్దియా, విద్యుత్, మెట్రోరైలు అధికారులు, పోలీసులు ఏర్పాట్లు చేపట్టారు. విద్యుత్ సరఫరాలో అంతరాయం కలగకుండా అదనపు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేశారు. సీఎం వచ్చే దారిలో జీహెచ్ఎంసీ అధికారులు డివైడర్‌కు రంగులు, రోడ్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. దక్షిణ మండలం డీసీపీ సాయి చైతన్య, అడిషనల్ డీసీపీ షేక్ జహంగీర్, ఫలక్‌నుమా ఏసీపీ బి.యాదగిరి స్వామి, ఇన్‌స్పెక్టర్ ఆదిరెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రఘునాథ్ బందోబస్తును పర్యవేక్షిస్తున్నారు. ముఖ్యమంత్రి అయిన తర్వాత గ్రేటర్‌లో తొలిసారిగా సీఎం రేవంత్‌రెడ్డి ప్రాజెక్టుల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేయనున్నారు.

శ్రీ ప్రస్థానం

## సంపాదకీయం

# ఎన్నికల నిర్వహణ కత్తిమీద సామే

దేశంలో సార్వత్రిక ఎన్నికలకు సమయం ఆసన్నమవుతోంది. మార్చి రెండో వారంలో షెడ్యూల్ ప్రకటించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఇప్పటికే ఏర్పాట్లు పూర్తయ్యాయని సీఈసీ ప్రకటించింది. లోక్‌సభ ఎన్నికలకు షెడ్యూలు ఎప్పుడు వెలువడుతుందోనని అన్ని పార్టీలు ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. సెకండ్ వీక్‌లో ఎప్పుడైనా రిలీజ్ కావచ్చనే అంచనాతో ఉన్నాయి.ఈ నేపథ్యంలో మార్చి 13న షెడ్యూల్ ప్రకటించే సూచనలు కనిపిస్తున్నాయి. ఏప్రిల్‌లో ఎన్నికలు నిర్వహించి మే నెల చివరి వారంలో ఫలితాలు వెల్లడించే అవకాశం ఉంది.ప్రధాని నరేంద్రమోదీ ప్రస్తుతం రాష్ట్రాల పర్యటనలో ఉన్నారు. పది రోజుల్లో 12 రాష్ట్రాల్లో పర్యటన షెడ్యూల్ ఖారారైంది. 29కిపైగా సభల్లో ప్రసంగించనున్నారు. ఈనెల 13న పర్యటన ముగుస్తుంది. అదే రోజు ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశ ఉంది.పార్లమెంటు ఎన్నికలతోపాటు దేశంలోని వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నిలకకు ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది. ఇక షెడ్యూల్ ప్రకటించడమే తరువాయి. మోదీ రాష్ట్రాల పర్యటన కోసమే ఈసీ షెడ్యూల్ ప్రకటించడం లేదని తెలుస్తోంది. 2019లో మార్చి 10న షెడ్యూల్ ప్రకటించిన ఈసీ ఏప్రిల్ 11 నుంచి 19 మధ్య ఏడు దశల్లో ఎన్నికలు నిర్వహించింది. మే 23న ఫలితాలు ప్రకటించింది. ఈసారి కూడా దాదాపుగా అదే షెడ్యూల్ ఉండే అవకాశం ఉంది. మార్చి రెండో వారంలో షెడ్యూల్ ఇచ్చి మే చివరి వారంలో ఫలితాలు ప్రకటిస్తుందని తెలుస్తోంది 6 నుంచి 8 దశల్లో ఎన్నికలు జరుగుతాయని సమాచారం.ఇక తెలంగాణలో మూడు ప్రధాన పార్టీలు లోక్‌సభ ఎన్నికలకు సమాయత్తం అవుతున్నాయి. నీ ఈ నెల 11న ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్, ఇద్దరు కమిషనర్లు, పలువురు అధికారులు అన్ని రాష్ట్రాల్లోని సీఈఓలు, సెంట్రల్ ఎలక్షన్ అబ్జర్వర్లతో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కొన్ని సూచనలు, ఆదేశాలు ఇవ్వనున్నారు. దీంతో అప్పటివరకూ షెడ్యూలు విడుదల చేసే అవకాశం లేకుండా పోయింది. దీనికి తోడు ఈ నెల 13న ప్రధాని మోడీ జమ్ము కశ్మీర్ పర్యటన ఉన్నందున అది ముగిసిన తర్వాతనే షెడ్యూలు విడుదలయ్యే అవకాశమున్నది. లోక్‌సభ ఎన్నికలతో పాటే జమ్ము కశ్మీర్ అసెంబ్లీకి కూడా ఎన్నికలు నిర్వహించాలని ఈసీ భావిస్తున్నది.అన్ని రాష్ట్రాల్లో ఇప్పటికే కేంద్ర ఎన్నికల సంఘం సెంట్రల్ ఎలక్షన్ అబ్జర్వర్లను ఖరారు చేసింది. ఆయా రాష్ట్రాల్లోని సీఈఓ (చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్) ఆఫీసుల్లో పనిచేస్తున్న సీఈఓ, అదనపు సీఈఓలు, డిప్యూటీ సీఈఓలు, ఎలక్షన్ కమిషన్ తరఫున పనిచేస్తున్నవారికి 'బ్రీఫింగ్ మీటింగ్' నిర్వహించేందుకు ముహూర్తాన్ని ఖరారు చేసింది. ఈ నెల 11న ఉదయం 9.00 గంటల నుంచే ఇది జరుగుతుందంటూ ఆయా రాష్ట్రాల తరఫున హాజరుకావాల్సిన అధికారుల (ఐఏఎస్, ఐపీఎస్) జాబితాను పంపింది. ఆ ప్రకారం తెలంగాణ నుంచి 2012–15 మధ్య బ్యాచ్‌లకు చెందిన 13 మంది ఐఏఎస్ అధికారులు హాజరు కావాల్సిందిగా సర్క్యులర్ పంపింది. దీనికి తోడు పలువురు ఐపీఎస్ అధికారుల లిస్టును కూడా పంపింది. వీరంతా ఫిజికల్‌గా ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగే మీటింగ్‌కు హాజరుకానున్నారు.సీఈఓ, అదనపు సీఈఓ, డిప్యూటీ సీఈఓ లాంటి సీనియర్ బ్యూరోక్రాట్లు వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఈ సమావేశంలో పాల్గొంటున్నారు. సాయంత్రం వరకూ ఇది కొనసాగనున్నందున ఈసీ నుంచి సూచనలు ఇవ్వడంతో పాటు ఆయా రాష్ట్రాల్లోని కొన్ని ప్రత్యేక పరిస్థితులకు అనుగుణంగా అదనపు జాగ్రత్తలపైనా స్పష్టత రానున్నది. ప్రధాని జమ్ము కశ్మీర్ టూర్ ముగిసిన తర్వాత మాత్రమే షెడ్యూలు విడుదల చేయడానికి అవకాశం ఉన్నట్లు ఈసీ వర్గాల సమాచారం.మార్చి 13వ తేదీ తర్వాత కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఆ లోపు రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పనులు పూర్తి కావాలని స్పష్టం చేశాను. వచ్చే లోక్ సభ ఎన్నికల్లో 97 కోట్ల మంది ఓటర్లు ఓటు వేస్తారు. లోక్ సభ ఎన్నికలతోపాటు ఆంధ్రప్రదేశ్, సిక్కిం, అరుణాచల్ ప్రదేశ్, ఒడిశా రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలు ఉంటాయి. లోక్ సభ ఎన్నికలతో అసెంబ్లీ ఎన్నికల తేదీలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించనుంది అని' జమ్ము కశ్మీర్ ఎన్నికల అధికారి పీకే పోల్ వెల్లడించారు.త్తరప్రదేశ్, బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ సహా 18కు పైగా రాష్ట్రాల్లో పర్యటించిన కమిషన్ విద్వేషపూరిత ప్రసంగాలు, ఉచితాలు, ఎన్నికల ఖర్చులకు వ్యతిరేకంగా అధికారులను హెచ్చరించారు. అత్యధిక లోక్‌సభ స్థానాలున్న రాష్ట్రమైన యూపీని సందర్శించిన ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్.. ఏదైనా అక్రమాలు జరిగితే, జిల్లా మేజిస్ట్రేట్, సీనియర్ పోలీసు సూపరింటెండెంట్ లేదా పోలీసు సూపరింటెండెంట్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ఇంతకు ముందు కూడా కమిషన్ సందర్శించిన రాష్ట్రాల పరిపాలనా, పోలీసు అధికారులతో జరిగిన సమావేశంలో ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన వైఖరి అవలంబించాలని కోరింది,గత లోక్‌సభ ఎన్నికల్లో ఉల్లంఘనల రికార్డు ఆధారంగా జిల్లా మేజిస్ట్రేట్లు, సీనియర్ పోలీసు అధికారులు కూడా అప్రమత్తంగా ఉండాలని కోరారు. లోక్‌సభ ఎన్నికలు, అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రవర్తనా నియమావళిని స్పష్టంగా ఉల్లంఘించిన వివిధ రాష్ట్రాల్లోని జిల్లాలను కమిషన్ గుర్తించింది. అయితే ఈ వ్యవహారం కమిషన్‌కు చేరడంతోనే చర్యలు తీసుకున్నారు. అందువల్ల నిర్లక్ష్యంగా, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవడంలో నిమిషం కూడా జాప్యం జరగదని అధికారులతో జరిగిన సమావేశంలో కమిషన్ స్పష్టం చేసింది. అయితే ప్రధాన కేసుల్లో ముందుగా కమిషన్‌కు సమాచారం అందించి, ఆ తర్వాతే అధికారులపై ఎవరూ ఒత్తిడి తీసుకురాకుండా చర్యలు తీసుకుంటారు.

# శివరాత్రి తర్వాతే బీజేపీ రెండో జాబితా.. ఆశావహుల్లో టెన్షన్.. టెన్షన్

పార్లమెంట్ ఎన్నికలకు గాను అన్ని పార్టీల కంటే ముందు భారతీయ జనతా పార్టీ తెలంగాణలో 9 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించింది. ఆపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల టూర్‌తో ఫుల్ జోష్‌లో ఉంది కాషాయ పార్టీ.సెకండ్ లిస్ట్ ఎప్పుడు ప్రకటిస్తారా అని ఆశావహులు ఎదురుచూస్తున్నారు. పెండింగ్ స్థానాలపై అధిష్టానానికి క్లారిటీ వచ్చిందా..? ఎన్నికల కమిటీకి చేరిన జాబితాలో ఎవరి పేర్లున్నాయన్నదీ ఉత్కంఠగా మారింది.ఇప్పటికే 9 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించిన కాషాయ పార్టీ.. రెండో విడుతలో మిగిలిన 8 స్థానాలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు చేస్తోంది. రాష్ట్ర నాయకత్వం కొన్ని పార్లమెంట్ స్థానాలకు రెండు, మూడు పేర్లతో జాబితా అధిష్టానానికి అందించింది. మరికొన్ని లోక్ సభ స్థానాల్లో పార్టీకి బలమైన అభ్యర్థులు లేకపోవడంతో డైలమాలో పడినట్లు తెలుస్తోంది. వరంగల్, నల్లగొండ, మహబూబాబాద్, ఖమ్మం, పెద్దపల్లి స్థానాల్లో పార్టీ చాలా బలహీనంగా ఉంది. అయితే ఆ స్థానాల్లో ఇతర



పార్టీల నుంచి నేతలకు గాలం వేసి వారికి టికెట్లు కేటాయించాలని పార్టీ భావిస్తోంది. చేరికల ఆధారంగా అభ్యర్థులను ఖరారు చేసే అవకాశముందని చర్చ జరుగుతోంది. అనుకున్న సమయంలోగా జాయినింగ్స్ పూర్తయితే మిగిలిన 8 లోక్ సభ స్థానాలకు అభ్యర్థులను ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి.లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ లోపే అన్ని స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలని బీజేపీ అధిష్టానం భావిస్తోంది. మొదటి జాబితాలో పలువురు సీనియర్లు టికెట్ ఆశించి భంగపడ్డారు. మహబూబ్ నగర్ స్థానం లో పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణకు లైన్ క్లియర్‌గా ఉన్నప్పటికీ అధిష్టానం తొలి జాబితాలో ఛాన్స్ ఇవ్వలేదు. కొత్త వారికి పార్టీ అవకాశం కల్పించింది. కానీ వేరే పార్టీ నుంచి చేరిన ఒకటి రెండు రోజుల్లోనే ఇద్దరు నేతలు టికెట్ అందుకున్నారు. దీంతో మిగిలిన 8 స్థానాల్లో కొత్త వారికి అవకాశం కల్పిస్తారా? లేక పాత వారికి అవకాశం కల్పిస్తారా? అన్న ప్రశ్న అందరి మెదళ్లను తొలచివేస్తోంది.జహీరాబాద్ స్థానాన్ని ఆశించి భంగపడిన ఆలె భాస్కర్ మెదక్ నుంచి పోటీ చేయాలని భావిస్తున్నారు. ఎందుకంటే ఆయన తండ్రి ఆలె నరేంద్ర మెదక్ ఎంపీగా పనిచేశారు. దీంతో వారి కుటుంబానికి ఆ ప్రాంతానికి ఉన్న అనుబంధం కారణంగా ఆలె భాస్కర్ మెదక్ టికెట్ ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆ స్థానం కోసం రఘునందన్ రావు, అంజిరెడ్డి ప్రయత్నిస్తున్నారు. ఇదిలా ఉండగా మిట్టపల్లి సురేందర్‌కు పెద్దపల్లి టికెట్ ఇస్తారనే ప్రచారం జరుగుతోంది. తాజాగా ఆయన పార్టీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డితో భేటీ అయ్యారు. టికెట్ తనకిస్తే పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నారనే ప్రచారం జరుగుతున్న తరుణంలో ఈ భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా, పెద్దపల్లి టికెట్ ను సీనియర్ అయిన ఎస్సీ మోర్చా జాతీయ కార్యదర్శి ఎస్ కుమార్ సైతం ఆశిస్తున్నారు. అదిలాబాద్ సిట్టింగ్ ఎంపీ సోయం బాపురావుకు తొలి జాబితాలో ఛాన్స్ దక్కలేదు. రెండో జాబితాలో అతనికే ఛాన్స్ ఇస్తారా? కొత్త వ్యక్తిని తెరపైకి తెస్తారా ? అన్నది ఆసక్తికరంగా మారింది.మార్చి 8వ తేదీన ఢిల్లీలో బీజేపీ కేంద్ర ఎన్నికల కమిటీ సమావేశం జరగనుంది. ఈ మీటింగ్ తర్వాత ఏ క్షణాన అయినా అభ్యర్థులను ప్రకటించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో చేరికలను త్వరగా పూర్తి చేయాలని పార్టీ ప్లాన్ చేస్తోంది. తెలంగాణలో అన్ని స్థానాలను క్లీన్ స్విప్ చేయాలనుకుంటున్న కమలనాథుల ఈక్వేషన్స్ ఏ మేరకు వర్క్ అవుట్ అవుతాయో చూడాలి..!

# యూపీలో బీజేపీని ఢీకొట్టే ఎస్‌పీ అభ్యర్థులు వీళ్లే..



ఉత్తర ప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ 2024 లోక్‌సభ ఎన్నికలకు ప్రస్తుతానికి 24 మంది అభ్యర్థులను ప్రకటించింది. ఈ జాబితాలో పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ భార్య డింపుల్ యాదవ్‌తోపాటు ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు.ప్రస్తుత మైన్‌పురి ఎంపీగా ఉన్న డింపుల్ యాదవ్ మరోసారి అదే నియోజకవర్గం నుండి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. లక్నో, అంబేద్కర్ నగర్ స్థానాల నుండి సిట్టింగ్ ఎమ్మెల్యేలు రవిదాస్ మెహ్రోత్రా, లాల్జీ వర్మలను పార్టీ పోటీకి దింపింది.ఉత్తరప్రదేశ్‌లో ఇండియా కూటమికి బలమైన పక్షంగా ఉన్న సమాజ్‌వాదీ పార్టీ కాంగ్రెస్‌తో గట్టి పొత్తులో ఉంది. అనేక విడతల సమావేశాల తర్వాత, రెండు పార్టీలు ఎట్టకేలకు ఉత్తరప్రదేశ్‌లోని కీలక రాష్ట్రాల్లో 2024 లోక్‌సభ ఎన్నికలకు సీట్ల పంపకంపై ఒక అంగీకారానికి వచ్చాయి. ఒప్పందం ప్రకారం యూపీలో కాంగ్రెస్ 17 స్థానాల్లో పోటీ చేయనుండగా మిగిలిన 63 స్థానాలు ఎస్పీ ఖాతాలో ఉన్నాయి.2019లో 80 సీట్లలో 62 సీట్లను బీజేపీ గెలుచుకుంది. జనరల్ వీకే సింగ్ తన సమీప ప్రత్యర్థి సమాజ్‌వాదీ పార్టీకి చెందిన సురేష్ బన్సాల్‌పై 5 లక్షలకు పైగా ఓట్లతో గెలుపొందారు. 2014 ఎన్నికలలో జనరల్ వీకే సింగ్ కాంగ్రెస్‌కు చెందిన రాజ్ బబ్బర్‌పై 5,67,260 ఓట్ల తేడాతో గెలుపొందారు. ఇది 2008లో నమోదైన సంచలన రికార్డు.

ఇప్పటివరకు ఎస్‌పీ ప్రకటించిన అభ్యర్థులు వీళ్లే..

అభ్యర్థి: లోక్‌సభ స్థానం

డింపుల్ యాదవ్: మెయిన్‌పురి ,కాజల్ నిషాద్: గోరఖ్‌పూర్,రామ్ ప్రసాద్ చౌదరి: బస్తీలాల్జీ వర్మ: అంబేద్కర్ నగర్,అవధేష్ ప్రసాద్: ఫైజాబాద్,శివశంకర్ సింగ్ పటేల్: బండారాజా రామ్ పాల్: అక్బర్‌పూర్‌నావల్ కిషోర్ శాక్య: ఫరూఖాబాద్‌అన్నూ టాండన్: ఉన్నావ్‌ఆనంద్ భదౌరియా: ధౌరహరఉత్కర్ష్ వర్మ: ఖీరి

ధర్మేంద్ర యాదవ్: బదౌన్

దేవేష్ శక్య: ఏటాఅక్షయ్ యాదవ్: ఫిరోజాబాద్,రవిదాస్ మెహ్రోత్రా: లక్నోఅఫ్జల్ అన్సారీ: ఘాజీపూర్‌రాజేష్ కశ్యప్: షాజహాన్‌పూర్‌ఉషా వర్మ: హర్దోయ్‌ఆర్‌కే చౌదరి: మోహన్‌లాల్‌గంజ్‌ఎస్‌పీ సింగ్ పటేల్: ప్రతాప్‌గఢ్‌రమేష్ గౌతమ్: బహ్రైచ్‌శ్రేయ వర్మ: గోండావీరేంద్ర సింగ్: చందౌలీరాంపాల్ రాజవంశీ: మిస్రిఖ్

# రికార్డు స్థాయిలో మేడారం ఆదాయం



వరంగల్, మార్చి 7, గిరిజన కుంభమేళా మేడారం మహా జాతర హుండీల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయింది. ఈ ఏడాది సమ్మక్క సారక్క జాతరకు వచ్చిన భక్తులు తమ కానుకులను సమర్పించుకున్నారు. వాటిని లెక్కించగా రూ. 13 కోట్ల 25 లక్షల 22 వేల 511 రూపాయలు ఆదాయం వచ్చినట్లు తెలిపారు. గత జాతర కంటే తాజాగా ముగిసిన మేడారం జాతరకు రికార్డు ఆదాయం వచ్చింది. 2022 జాతర ఆదాయం కంటే ఈ సారి 1 కోటి 79 లక్షల 87 వేల 985 రూపాయల ఆదాయం ఎక్కువగా వచ్చింది. హనుమకొండ కేంద్రంలోని తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో 8 రోజుల పాటు మేడారం జాతరకు సంబంధించిన హుండీల లెక్కింపు జరిగింది.ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో ఫిబ్రవరి 21వ తేదీ నుండి 24వ తేదీ వరకు మేడారం సమ్మక్క సారలమ్మల జాతర జరిగింది. జాతరకు కోటి 40 లక్షల మంది భక్తులు తరలవచ్చి అమ్మలను దర్శించుకున్నారు. జాతరకు రాలేని వారు ఇంటి నుంచే మొక్కులను సమర్పించుకున్నారు. మేడారం జాతరలో భక్తులు కానుకలు సమర్పించుకోవడం కోసం 540 హుండీ లు ఏర్పాటు చేయగా 13 కోట్ల 25 లక్షల 22 వేల 511 రూపాయల ఆదాయం సమకూరింది. హన్మకొండ టీటీడీ కల్యాణ మండపంలో ఫిబ్రవరి 29 నుండి మార్చి 6వ తేదీ వరకు 8 రోజుల పాటు లెక్కింపు జరిగింది. 350 మంది కౌంటింగ్ ప్రక్రియలో పాల్గొంటున్నారు. 150 మంది దేవాదాయశాఖ సిబ్బంది. 200 మంది స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు లెక్కించారు. నోట్లు, కాయిన్స్, బియ్యంను వేరు చేయడం కోసం ప్రత్యేకంగా రెండు యంత్రాలను ఉపయోగించారు. దేవాదాయ, రెవెన్యూ, పోలీస్ శాఖల పర్యవేక్షణలో ఎనిమిది రోజులు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు కౌంటింగ్ కొనసాగింది. నోట్లు, కాయిన్స్ కలుపుకొని13 కోట్ల25 లక్షల 22 వేల 511 రూపాయల ఆదాయం వచ్చింది. ఇవి కాక 779 గ్రాముల 800 మిల్లిల బంగారం, 55 కిలోల 150 గ్రాముల వెండి, ఆరు దేశాలకు చెందిన 308 కరెన్సీ నోట్లు వచ్చాయి. వచ్చిన ఆదాయం, బంగారం, వెండి ని బ్యాంకులో జమ చేశామని వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్ రావు చెప్పారు.మేడారం హుండీల ద్వారా వచ్చిన ఆదాయంలో 33 శాతం గిరిజన పూజారులకు వాటా ఇవ్వాల్సి ఉంటుందని దేవాదాయ శాఖ వరంగల్ జోన్ డిప్యూటీ కమిషనర్ శ్రీధర్ రావు తెలిపారు. 15 రోజుల తరువాత నగదుతో పాటు వెండి, బంగారం లెక్కించి పంచడం జరుగుతుందని దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. అయితే ఈ సారి హుండీల్లో ప్రభుత్వం రద్దు చేసిన 5 వందల, 2 వేల నోట్ల తో పాటు ఫేక్ కరెన్సీని సైతం గుర్తించారు. రద్దయిన నోట్లు, గాంధీకి బదులుగా అంబేద్కర్ ఫొటోలతో ఉన్న ఫేక్ కరెన్సీని కొందరు భక్తులు హుండీల్లో కానుకలుగా వేశారు

# పోటీకి దూరమంటున్న గుత్తా కొడుకు

నల్గొండ, మార్చి 7, (న్యూస్ పల్స్)దీపం ఉండగానే ఇంటినిచక్కబెట్టుకోవాలని భావించిన శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి.. తనయుడు గుత్తా అమిత్ రెడ్డిని పొలిటికల్ ఎంట్రీ చేయించాలని భావించారు. అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ, మునుగోడుల నుండి తనయుడి పొలిటికల్ ఎంట్రీకి గుత్తా సుఖేందర్ రెడ్డి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. అసెంబ్లీ ఎన్నికల్లో దేవరకొండ బీఆర్ఎస్ ఇన్‌చార్జ్‌గా అమిత్ వ్యవహరించాడు. పార్లమెంట్ ఎన్నికల్లో తనయుడు పొలిటికల్ ఎంట్రీకి గుత్తా గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటు గుత్తా సుఖేందర్‌రెడ్డి.. అటు అమిత్ కూడా.. నల్లగొండ ఎంపీగా పోటీ చేయడానికి తాను సిద్ధమంటూ అసెంబ్లీ ఎన్నికల తర్వాత బహిరంగంగానే ప్రకటించారు.అసెంబ్లీ ఎన్నికలో ఓటమి చవిచూసిన బీఆర్ఎస్ పార్టీ.. పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటాలని వ్యూహాలకు పదును పెడుతోంది. గులాబీ దళపతి పార్లమెంటు నియోజక వర్గాల వారీగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.
ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 12 అసెంబ్లీ నియోజక వర్గాలకు గాను కేవలం సూర్యాపేటలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. దీంతో ఈసారి నల్గొండ, భువనగిరి లోక్‌సభ స్థానాల్లో పోటీ చేయడం బీఆర్ఎస్ కు సవాల్ గా మారింది.సుఖేందర్ రెడ్డితో ఉన్న పాత వైరానికి కొందరు నేతలు కొత్త పదును పెట్టారట.

# పనిపైనే దృష్టి పెట్టి పాలన సాగించిన ఘనత కేసీఆర్‌దే : నిరంజన్ రెడ్డి



హైదరాబాద్ : పనిపైనే దృష్టి పెట్టి పాలన సాగించిన ఘనత కేసీఆర్ దక్కుతందని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో చిన్న ఘర్షణ లేకుండా కేసీఆర్ పాలన సాగిందని గుర్తు చేశారు. అత్యంత స్నేహ పూర్వక వాతావరణంలో ప్రజలు మెలిగేలా సుపరిపాలన అందించారని చెప్పారు. ఎంతో మంది ఎన్నో ఆరోపణలు చేసినా, ఇష్టారీతిగా మాట్లాడినా ఎలాంటి చర్యలకు ఉపక్రమించలేదన్నారుకానీ, సీఎం రేవంత్ రెడ్డి రోజు కేసీఆర్‌ను విమర్శించడాన్నే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్‌ను తిడితేనే పెద్దవాళ్లం అవుతామనకుంటే ప్రయోజనం ఉండదన్నారు. చేసే పని ద్వారా కేసీఆర్‌ను మరిపించేలా పాలన ఉండాలని హితవు పలికారు. ఇప్పటికైనా దూషణలు మాని ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలని నిరంజన్‌రెడ్డి సూచించారు.

# వేములవాడలో భారీ ఏర్పాట్లు

వేములవాడ,మార్చి7: వేములవాడలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహిస్తారు. ఏటా శిరాత్రి జాగారం కోసం వేలాదిగా భక్తులు తరలివస్తారు. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నట్లు ఇవో తెలిపారు. అలాగే రాజన్నను దర్శించుకునే భక్తులు రాజన్న ప్రసాదాలపై అంతే మక్కువ చూపుతారు. మహాశివరాత్రి జాతరకు రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలనుంచి మూడు నుంచి నాలుగు లక్షల మంది వస్తారన్న అంచనాలో అధికార యంత్రాంగం ఉంది. భక్తులకు రాజన్న లడ్డూ ప్రసాదం అందించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు చేస్తున్నారు. పెద్ద ఎత్తున లడ్డూ ప్రసాదాన్ని అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అవసరమైన లడ్డూలు సిద్ధం చేసి ఉంచుతామని, ఇవో పేర్కొన్నారు. మహాశివరాత్రి జాతరకు వచ్చే భక్తులకు స్వామివారి ప్రసాదం అందుబాటులో ఉండేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తున్నారు.

# రజకులను ఎస్సీలలో చేర్చాల్సిందే

## న్యాయం కోసం ఆ వర్గాలు చూపు

హైదరాబాద్,మార్చి7 : తెలంగాణ ఉద్యమ సమయంలో రజకులను ఎస్సీలలోకి, కాయితీ లంబాడీలు, వాల్మీకి బోయలు, వడ్డెరలను ఎస్టీలలోకి చేరుస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఇప్పుడా హామీ ఏమయ్యిందని ఆయా వర్గాల నేతలు ప్రశ్నిస్తున్నారు. ముస్లింల రిజర్వేషన్ల నేపథ్యంలో తమ సంగతేంటని అంటున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలో 6 శాతంఉన్న ఎస్టీ రిజర్వేషన్లను 12శాతానికి పెంచుతామని కూడా అధికారికంగా ప్రకటించింది. అయితే ప్రస్తుతం ఈ విషయం గురించి పెద్దగా మాట్లాడటం లేదు. తమ సామాజిక స్థితిని మార్చుకోవాలని రజకులు, వాల్మీకి బోయలు, కాయితీ లంబాడీలు, వడ్డెరలు దశాబ్దాల కాలంగా చేస్తున్న పోరాటాల గురించి పెదవి విప్పడంలేదు. సమాజంలో నిజంగా అణగారిన వర్గాల వారిని ఆదుకోవడమే ప్రభుత్వ ఉద్దేశం అయితే ఈ వర్గాలు కోరుతున్న విధంగా వారిని ఎస్సీ, ఎస్టీ జాబితాల్లోకి చేర్చడంపై కూడా అసెంబ్లీలో చర్చించాలని కోరుతున్నారు. అందరి ఆమోదంతో ఈ వర్గాల గురించి కూడా ఒక నిర్ణయానికి రావాలి. అలాగే టీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోలో దివ్యాంగులకు 3 శాతం రిజర్వేషన్లు ఇస్తామని కూడా హామీ ఇచ్చింది. కానీ ఈ విషయంగా ఇప్పటివరకు ఎవరూ మాట్లాడటం లేదు. సచార్ కమిటీ నివేదిక ప్రభుత్వానికి ఎప్పుడో అందినా గడిచిన మూడేళ్ల కాలంలో దానిని పట్టించుకోకుండా బుట్టదాఖలు చేశారని కొందరు వాదిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన మూడేళ్ల తర్వాత ఇప్పుడు రిజర్వేషన్ల గురించి హడావిడి చేస్తున్నారు. ఇది కేవలం రాజకీయ లబ్ధి పొందాలన్న పథకంతోనే తప్ప సమాజంలో అణగారిన ఆ వర్గాల వారికి మేలు చేయాలన్న ఉద్దేశంతో కాదన్నది వారి అభిప్రాయం. వాస్తవానికి తమిళనాడులో ముస్లింలకు 3.5 శాతం రిజర్వేషన్లు మాత్రమే ఇస్తున్నారు. అలాగే అరుణాచల్ ప్రదేశ్, మేఘాలయ, నాగాలాండ్, మిజోరం లాంటి రాష్ట్రాలలో లో 80 శాతం రిజర్వేషన్లు ఉన్నాయన్నది ప్రభుత్వవాదన. అయితే ఆయా రాష్ట్రాలలో అత్యధికంగా గిరిజనులే ఉంటున్న కారణంగా రాజ్యాంగంలో ఇచ్చిన వెసులుబాటు మేరకు వారికి ఆ రిజర్వేషన్లు ఇవ్వడం జరిగింది. ఇవి కాదనగలమా అని అంటున్నారు. వెనకబాటుకు, సామాజిక వివక్షకు గురయిన అనేక వర్గాలకు కూడా న్యాయం చేయాలని కోరుతున్నారు.

# కరీంనగర్ ప్రజలకు గుడ్ న్యూస్

కరీంనగర్, మార్చి 7 కరీంనగర్ ప్రజలకు రైల్వే శాఖ శుభవార్త చెప్పింది. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఎన్నో రోజులుగా ఎదురు చూస్తున్న చిరకాల వాంఛ నెరవేర్చనుంది. సికింద్రాబాద్ ? దాణాపూర్ ఎక్స్ ప్రెస్ రైలు ఈనెల 12 నుంచి జమ్మికుంటలో ఆగనుంది. ప్రతిరోజు ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య జమ్మికుంటలో ఈ రైలు ఆగనుంది.దాణాపూర్ ఎక్స్ ప్రెస్‌ను జమ్మికుంటలో ఆపేలా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు గత కొన్నేళ్లుగా కోరుతున్నారు. ఈ విషయంలో ప్రజాప్రతినిధులపై తీవ్రమైన ఒత్తిడి తెస్తున్నారు. దీనిని దృష్టిలో పెట్టుకున్న బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ పలుమార్లు కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. సాధ్యాసాధ్యాలపై రైల్వే శాఖ ఉన్నతాధికారులతో చర్చించారు. రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్‌తో స్వయంగా మాట్లాడారు. తప్పనిసరిగా జమ్మికుంటలో ఆగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. సానుకూలంగా స్పందించిన రైల్వే మంత్రి ఈ మేరకు చర్యలు తీసుకోవాలని రైల్వే శాఖ అధికారులను ఆదేశించారు. సికింద్రాబాద్ నుంచి దాణాపూర్ వెళ్లే ఎక్స్ ప్రెస్ రైలును జమ్మికుంట స్టేషన్‌లో ఆగేలా ఏర్పాట్లు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు.ప్రతిరోజు ఉదయం 9 గంటల 25 నిమిషాలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరే దాణాపూర్ ఎక్స్ ప్రెస్ ఖాజీపేట మీదుగా జమ్మికుంట చేరుకోనుంది. ఉదయం 11 నుంచి 11.30 గంటల మధ్య జమ్మికుంటలో ఈ రైలు ఆగుతుంది. అక్కడి నుంచి పెద్దపల్లి, రామగుండం, మంచిర్యాల, బెల్లంపల్లి, సిర్పూర్ కాగజ్ నగర్, బల్లార్షా, చంద్రాపూర్, నాగపూర్ మీదుగా జబల్ పూర్, సాత్నా, వారణాసి(కాశీ), బక్సర్ మీదుగా 5 రాష్ట్రాలు ప్రయాణించి దాణపూర్ చేరుకుంటుంది. జమ్మికుంటతో కలిసి మొత్తం 30 స్టేషన్లలో ఈ రైలు ఆగుతుంది. దాదాపు 34 గంటలపాటు నడిచే ఈ రైలు 1830 కి.మీలు ప్రయాణించనుంది.




# సినీ ప్రస్థానం

## ప్రభాస్‌తో మళ్లీ సినిమా చేయాలని ఉంది

భీమా చిత్ర విశేషాలను పంచుకున్న గోపీచంద్




విజయం కోసం పరితపిస్తున్న నటుల్లో గోపీచంద్ ఇప్పుడు 'భీమా' అనే సినిమాతో మార్చి 8న ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. మహా శివరాత్రి సందర్భంగా ఈ సినిమా విడుదలవుతోంది, ఈ సినిమా నేపథ్యం పరశురామ క్షేత్రం అని చెప్పారు. డిసెంబర్‌లో విడుదల చెయ్యాలని అనుకున్నా..అప్పట్లో 'సలార్' లాంటి పెద్ద సినిమా రావటం వల్ల వాయిదా వేసుకున్నారు. జనవరిలో కూడా పండగ సినిమాలు చాలా వున్నాయి, ఇక ఆలా వాయిదా పడుతూ ఇప్పుడు మార్చి 8, మహా శివరాత్రికి విడుదల కానుంది. 'భీమా' సినిమా గురించి గోపీచంద్ మాట్లాడుతూ 'ఈ సినిమా అన్ని భావోద్వేగాలు కలగలిపిన ఒక వాణిజ్యపరమైన సినిమా. తప్పకుండా ఆడుతుంది అనే నమ్మకం మాత్రం వుందని చెప్పారు. దర్శకుడు హర్ష ఈ కథ నాకు చెప్పేటప్పుడు, భీమా పాత్రకి నేను బాగా కనెక్ట్ అయ్యాను. ఇంతకు ముందు పోలీసాఫీసర్ పాత్రలు చేసినా అందులో కథ అంతా ఆ పోలీసు పాత్ర చుట్టూ తిరుగుతాయి, కానీ ఇందులో అలా కాదు, వేరేలా ఉంటుంది, ఒక చిన్న సెమి ఫాంటసీ కూడా ఉంటుంది, ఆ పాయింట్ కొత్తగా ఉండటమే కాకుండా నాకు బాగా నచ్చి ఈ సినిమా చేసాను అని గోపీచంద్ చెప్పారు.'భీమా'లో కూడా రెండు పాత్రలు ఒకటి పోలీసాఫిసర్, రెండోది ఒక శక్తివంతమైన పాత్ర వున్నాయి. 'అఖండ' సినిమాతో ఈ 'భీమా' పోల్చడం నాకైతే మంచిదే అనిపిస్తుంది. ఈ సినిమాలో పోరాట సన్నివేశాలు వున్నాయి, అలాగే వినోదాత్మక సన్నివేశాలు కూడా చాలా వున్నాయి. దీనికితోడు మంచి భావోద్వేగాలు వున్నాయి. పోరాట సన్నివేశాలలో హీరో వెళ్లి పది ఇరవై మందిని కొడితే ప్రేక్షకుడు చాలా బోర్ ఫీల్ అవుతాడు, ఒక సెన్స్ లేకుండా పోతుంది, అదే అందులో ఒక భావోద్వేగం వుండి, ఆ పోరాట సన్నివేశం చేస్తే, చేసేవాళ్ళకి, చూసే వాళ్ళకి కూడా హత్తుకుంటుంది. ఈ సినిమాలో అన్ని అలా కుదిరాయని చెప్పారు. 'లౌక్యం' లాంటి సినిమాలు' అని చెప్పారు. 'లౌక్యం' విజయం సాధించింది. 'భీమా'లో అన్ని ఎలిమెంట్స్ వున్న సినిమా, బాగుంటుంది అనే అనుకుంటున్నా. ప్రతి సినిమా విజయం సాధించాలని ప్రతి నటుడు కష్టపడి చేస్తారు. 'భీమా' సినిమా దర్శకుడు హర్ష ఈ సినిమా లో కథనం, ట్విస్ట్ లు అన్నీ బాగా చూపించగలిగాడు. పాన్ ఇండియా సినిమా కోసం కథ రాసుకుంటే నడవదు, ఎందుకంటే హిందీ ప్రేక్షకులకి, మన ప్రేక్షకులకి చాలా విషయాల్లో వ్యత్యాసం వుంది. ఇప్పుడు ఒక్క ప్రభాస్ కి తప్పితే ఏ నటుడూ కూడా పాన్ ఇండియా సినిమాలు చెయ్యడం లేదు, ఆ నటులకి కథలు రాయటం లేదు. ఎప్పటికైనా ప్రభాస్ తో మళ్ళీ కలిసి సినిమా చెయ్యాలని వుంది అని చెప్పారు గోపీచంద్. అతనొక్కడితోటే కాదు, మిగతా నటులతో కూడా కథ నచ్చితే సినిమా చేస్తాను అని చెప్పారు. తన రాబోయే సినిమాల గురించి మాట్లాడుతూ దర్శకుడు శ్రీను వైట్ల తో సినిమా 30 శాతం పూర్తయిందని, నిర్మాత బీవీఎస్ఎన్ ప్రసాద్ తో ఒక సినిమా ఉందని, అలాగే దర్శకుడు రాధాకృష్ణతో కూడా కథా చర్చలు జరుగుతున్నాయని, ఆ సినిమా యూవీ క్రియేషన్స్ నిర్మిస్తుందని చెప్పారు.




## అందాల ఆరబోతలో పోటీపడుతున్న రాశీఖన్నా



టాలీవుడ్ సుందరి రాశీ ఖన్నా అందాల ప్రదర్శనలో ఏమాత్రం తగ్గడం లేదు. రోజురోజు అంతకుమించి అనేలా దూసుకెళుతుందే తప్పితే ఎక్కడా వెనకడుగు వేయడం లేదు. ప్రస్తుతం టాలీవుడ్‌ను సైడ్‌కు పెట్టి పూర్తిగా బాలీవుడ్ పైనే దృష్టి పెట్టిన ఈ ముద్దుగుమ్మ అక్కడ పోటీలో నిలబడేందుకు, అవకాశాలు పట్టేయడానికి గ్లామర్ డోస్ పెంచుతూ పోతూ ఇక్కడ కుర్రాళ్ల గుండెల్లో మంటలు పెడుతోంది.వారం రోజుల క్రితం అసలు బట్టలు ఉన్నాయా లేవా అనే విధంగా బట్టలు వేసుకుని ఫొటోషూట్లు చేసిన ఈ చిన్నది.. మళ్లీ ఇప్పుడు అదే స్థాయిలో అందాల ప్రదర్శన చేసి అభిమానులకు కనులవిందు చేసింది.తాజాగా రెడ్ అవుట్ ఫిట్‌లో డ్రెస్‌ను జార విడిచి మరి అందాలను చూపిస్తూ మెస్మరైజ్ చేసింది. దీంతో అభిమానులు సినిమాలు లేకున్నా ఫర్లేదు మూడు రోజులకోసారి ఈ మాత్రం దర్శనం ఇస్తే చాలు అనేంత వరకు ఫ్యాన్స్ వెళ్లి పోయారు. ప్రస్తుతం బాలీవుడ్‌లో సిద్దార్థ్ మల్హోత్రా తో కలిసి యోధ అనే వార్ ఓరియంటెడ్ సినిమాలో నటించగా అది త్వరలో విడుదలకు రెడీ అయింది. ఇక తెలుగులో డీజే టిల్లు స్టార్ జోన్నలగడ్డ సిద్దుతో కలిసి చేస్తున్న తెలుసుకదా అనే చిత్రం తప్పితే మరో చిత్రానికి సంతకం చేయలేదు.ఇక హిందీలో ఫర్జీ అనే వెబ్ సిరీస్ పార్ట్2 లో నటించనుంది.

## ఉదయం పూటే గుండెపోటు రావడానికి కారణాలు ఏంటి?సాధారణ లక్షణాలు ఎలా ఉంటాయి? నివారించే మార్గాలు!!

కరోనావైరస్, లాక్ డౌన్ తర్వాత గుండెపోటుతో మరణించే వారికి సంఖ్య అమాంతం పెరిగిపోయింది. గతంతో పోల్చితే ఈ రెండు మూడు ఏళ్ళలో మరణాల సంఖ్య ముఖ్యంగా గుండెపోటు మరణాల సంఖ్య పెరగడానికి కారణాలు ఏంటో అంతుపట్టడం లేదు. స్త్రీ మరియు పురుషులతో పోల్చితే ఈ సంఖ్య పురుషుల్లోనే ఎక్కువగా కనబడుతోంది. ఈ మధ్య కాలంలో సినీ ఇండస్ట్రీలో కూడా చాలా మంది గుండె పోటుతో చనిపోయిన వారి సంఖ్య చాలానే ఉంది. ఇదే క్రమంలో రీసెంట్ గా తారకరత్న గుండెపోటుతో హాస్పిటల్లో చేరి ఇరవై ఎనిమిది రోజుల పాటు ప్రాణాలతో పోరాడి మరణించిన విషయం తెలిసిందే.చాలా వరకు గుండెపోటులు తెల్లవారుజామున మరియు నిద్రలో వస్తాయని మనం విన్నాము. ఇతర సమయాల్లో కంటే ఉదయాన్నే గుండెజబ్బులు ఎందుకు ఎక్కువగా వస్తాయని, దీనికి శాస్త్రీయ కారణాలు ఏమిటో మనం తెలుసుకుంటే మంచిది. ఈ కారణాలు మరియు లక్షణాలను ఈ కథనం ద్వారా తెలుసుకోవడం వల్ల గుండెపోటు ప్రమాదాన్ని నివారించవచ్చు మరియు తగ్గించవచ్చు.గుండెపోటు గురించి అపోహలుఒకరు అధిక ఒత్తిడికి లోనైనప్పుడు, అధిక బరువులు మోయడంతోపాటు తీవ్రమైన శారీరక శ్రమల సమయంలో లేదా అధిక రక్తపోటు, ఊబకాయం మరియు కొన్ని ఇతర వైద్య కారణాల వల్ల మాత్రమే గుండెపోటు వస్తుందని మనం ఇదివరకు భావిస్తున్నాం. అయితే మనం ఊహించని, ఆలోచించలేని కొన్ని చిన్న విషయాలు కూడా ఇలాంటి గుండెపోటుకు కారణమవుతున్నాయి. ముఖ్యంగా తెల్లవారుజామున ఇలా జరగడానికి కొన్ని కారణాలున్నాయి.2 నెలల్లో 70 కిలోలు తగ్గించిన వైద్యులు, అతి ఊబకాయం

అంటే ఏంటి? బెరియాట్రిక్ సర్జరీ ఎవరికైనా చేస్తారా?2 నెలల్లో 70 కిలోలు తగ్గించిన వైద్యులు, అతి ఊబకాయం అంటే ఏంటి? బెరియాట్రిక్ సర్జరీ ఎవరికైనా చేస్తారా?ఉదయం గుండెపోటుకు కారణాలుమయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ అనేది కరోనరీ హార్ట్ డిసీజ్ (అఊఆ) యొక్క అత్యంత సాధారణ రూపం. గుండె ధమనుల గోడలపై ఫలకం ఏర్పడినప్పుడు, రక్త నాళాలు ఇరుకైనవి. రక్త నాళాలు కుంచించుకుపోవడంతో, గుండెకు రక్త ప్రసరణ తగ్గడం ప్రారంభమవుతుంది.దనంగా, ఫలకం రక్త నాళాలను మూసుకుపోతుంది, రక్త నాళాల గుండా రక్తం గడ్డకట్టడానికి కారణమవుతుంది మరియు ధమనిని అడ్డుకుంటుంది. ఇది రక్త ప్రసరణను పూర్తిగా అడ్డుకుంటుంది మరియు గుండెపోటుకు కారణమవుతుంది.ఆందోళనకరరీతిలో అడెనోవైరస్ కేసులు, పిల్లలతో నిండిపోతున్న దవాఖానాలుంటవ అజీబవబ: ఆందోళనకరరీతిలో అడెనోవైరస్ కేసులు, పిల్లలతో నిండిపోతున్న దవాఖానాలుఉదయం పూట గుండెపోటు ఎందుకు ఎక్కువగా వస్తుంది?ఇతర సమయాల్లో కంటే ఉదయాన్నే గుండెపోటు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వివిధ వైద్య అధ్యయనాలు చెబుతున్నాయి.దీనికి అతి ముఖ్యమైన కారణం మన రక్తంలో ఖం1 అనే ప్రొటీన్ రకం పెరగడమే. ఇది రక్తం గడ్డకట్టడం మరియు రక్తం కరగకుండా నిరోధించే ప్రోటీన్.ఖం1 ప్రొటీన్ స్థాయిలు మనం రాత్రిపూట నిద్రించిన తర్వాత, సాధారణంగా ఉదయం మేల్కొన్నప్పుడు 4 - 6.30 గంటల ప్రాంతంలో మన శరీరంలో అత్యధికంగా ఉంటుంది.ఈ అదనపు ఖం1 ప్రోటీన్ రక్తం గడ్డకట్టే ప్రమాదాన్ని పెంచుతుంది. ఫలితంగా గుండెకు రక్తప్రసరణ తగ్గి బాగా దెబ్బతింటుంది. యోని ఇన్ఫెక్షన్ అంటే ఏమి? ఏవిధంగా వస్తుంది?లక్షణాలు మరియు హోం రెమెడీస్.. యోని ఇన్ఫెక్షన్ అంటే ఏమి? ఏవిధంగా వస్తుంది?లక్షణాలు మరియు హోం రెమెడీస్..!మరికొన్ని కారణాలుమీరు పడుకుని, నిద్రపోయే ముందు ఏదో ఒక దాని గురించి ఆలోచిస్తున్నప్పుడు చాలా ఒత్తిడి హార్మోన్ కార్టిసాల్ ఉత్పత్తిని పెంచుతుంది.

## మహేశ్‌బాబు సినిమా కోసం రాజమౌళి కసరత్తు



మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందబోయే సినిమాకు సంబంధించి రోజుకో ఆసక్తికర విషయం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే నిర్మాణ సంస్థ నుంచి గానీ, దర్శకుడి నుంచి గానీ ఇప్పటిదాకా అధికారికంగా ఎలాంటి అప్‌డేట్ లేదు. కానీ రోజుకో కొత్త విషయం వైరల్ అవుతూనే ఉంది. దీనిపై సినిమా టీమ్ ఎక్కడా స్పందించలేదు. తాజాగా ఓ కార్యక్రమంలో పాల్గొన్న రాజమౌళి స్పందిస్తూ, 'మహేశ్‌తో సినిమా తీస్తున్నా. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ ప్రాజెక్ట్ టైటిల్ ఇంకా ఖరారు కాలేదు' అని అన్నారు. ఇప్పుడు మహేశ్‌బాబు ఇచ్చిన ఇంటర్వ్యూలో మరొక ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. 'రాజమౌళి సర్‌తో చేసే సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు చాలా బాగా జరుగుతున్నాయి. త్వరలోనే ఆయనతో ప్రయాణం మొదలుపెట్టడానికి చాలా ఆసక్తిగా ఉన్నా' అని అన్నారు. ఈ అప్‌డేట్‌తో అభిమానులు పండగ చేసుకుంటున్నారు. మురారి', 'పోకిరి', 'శ్రీమంతుడు' చిత్రాలు నన్ను బాగా ప్రభావితం చేసి, నా కెరీర్‌ను మలుపు తిప్పాయని మహేశ్ బాబు అన్నారు. డిఫరెంట్ స్టోరీ లైన్లతో తెరకెక్కించిన ఈ చిత్రాలు ఆడియన్స్ కు నన్ను మరింత దగ్గర చేశాయి. ప్రేక్షకులకు నచ్చేలా సినిమాలు చేయాలని నైతిక అంశాల ఆధారంగా కథను ఎంపిక చేసుకుంటాను. ఒకే రకమైన పాత్రల్లో నటించడం నాకు నచ్చదు. వ్యక్తిగత విలువలకు దగ్గరగా ఉంటూ, నా స్వభావాన్ని అభిమానులకు తెలియజేసేలా ఉన్న పాత్రలు పోషిస్తా. బాక్సాఫీస్ వద్ద వసూళ్లు ముఖ్యమైనప్పటికీ సినిమా ప్రేక్షకులపై చూపే ప్రభావాన్ని పరిగణనలోకి తీసుకొంటున్నా. అందులో భాగంగానే 'గుంటూరు కారం'లో నటించాను. ఈ చిత్రానికి సవాళ్లు ఎదురైనా ప్రేక్షకుల ఆదరణ పొందింది. నా అభిమానులే ఇందుకు కారణం. ఒక సినిమాకు సైన్ చేశానంటే అది పూర్తయ్యేదాకా దర్శకుడి విజన్ ప్రకారమే నడుచుకుంటా' అని మహేశ్ బాబు అన్నారు. మహేశ్ బాబు చిత్రంతో భారతీయ సినిమా చూడని సరికొత్త ప్రపంచాన్ని రాజమౌళి ఆవిష్కరించబోతున్నారని ఇటీవల రచయిత విజయేంద్రప్రసాద్ చెప్పారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కూడా కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని భారతీయ భాషలతోపాటు విదేశీ భాషల్లోనూ అనువదించనున్నారు. ఇప్పటివరకూ వెండితెరపై కనిపించని సరికొత్త లుక్‌లో మహేశ్ కనిపిస్తారని, ఆ దిశగా జక్కన్న పాత్రను తీర్చిదిద్దనున్నారని మొదటి నుంచి టాక్ వినిపిస్తోంది. గడ్డం పెంచి, పొడవాటి జుట్టుతో ఇందులో కనిపించనున్నారని తెలుస్తోంది. అదే సమయంలో దృఢంగా కనిపించేందుకు అవసరమైన కసరత్తులు మహేశ్ చేస్తున్నారు. ఇటీవల మహేష్ లుక్‌కి సంబంధించిన స్కెచ్లు పూర్తయ్యాయని తెలిసింది. మొత్తం ఎనిమిది డిఫరెంట్ లుక్స్ జక్కన్న టీమ్ రెడీ చేసిందట. కథకు, మహేశ్ బాడీ లాంగ్వేజ్‌కు సరిపోయేలా ఆ లుక్స్ మహేశ్‌ను టెస్ట్ ఫొటో షూట్ చేసి, ఫైనల్ లుక్ ఖరారు చేయనున్నారని సమాచారం!

## యూపీపై ప్రతీకారానికి సిద్ధమైన ముంబై.. హర్మన్ ప్రీత్ సేనకు కీలక మ్యాచ్..



మహిళల ప్రీమియర్ లీగ్ (డబ్ల్యూపీఎల్) 2024 14వ మ్యాచ్‌లో యూపీ వారియర్స్ గురువారం ముంబై ఇండియన్స్ తో తలపడనుంది.ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో రాత్రి 7.30 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభం కానుంది. డబ్ల్యూపీఎల్ 2024లో ఎంఐడబ్ల్యూ ఇప్పటివరకు 5 మ్యాచ్‌లు ఆడి 3 మ్యాచ్‌ల్లో గెలిచింది. అదే సమయంలో యూపీ వారియర్స్ 5 మ్యాచ్‌ల్లో 2 గెలిచింది. ఈ మ్యాచ్ లో యూపీ వారియర్స్, ముంబై ప్లేయింగ్ 11 ఎలా ఉంటుందో ఇప్పుడు తెలుసుకుందాం.రెండు జట్ల మధ్య హెడ్ టు హెడ్ గణాంకాలు చూస్తే యూపీ వారియర్స్‌దే పైచేయిగా నిలిచింది. డబ్ల్యూపీఎల్ రెండు సీజన్లను కలిపి యూపీ వారియర్స్ (జఖచి), ముంబై ఇండియన్స్ (ఓఎచి) ఇప్పటివరకు 3 సార్లు తలపడ్డాయి. ఇందులో యూపీ వారియర్స్ 2, ముంబై ఇండియన్స్ 1 విజయం సాధించాయి. డబ్ల్యూపీఎల్ 2024 ఆరో మ్యాచ్లో యూపీ వారియర్స్ 7 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై విజయం సాధించింది. డబ్ల్యూపీఎల్ 2023లో ఇరు జట్లు 2 సార్లు తలపడగా యూపీడబ్ల్యూ-ఎంఐడబ్ల్యూ తలో విజయం సాధించాయి. డబ్ల్యూపీఎల్ 2023 పదో మ్యాచ్‌లో ఎంఐడబ్ల్యూ 8 వికెట్ల తేడాతో యూపీడబ్ల్యూపై విజయం సాధించింది. గత సీజన్ 15వ సీజన్లో రెండు జట్లు మరోసారి తలపడ్డాయి. ఈసారి పందెంలో యూపీ వారియర్స్ విజయం సాధించింది. 5 వికెట్ల తేడాతో ముంబైపై యూపీ విజయం సాధించింది.యూపీ వారియర్స్: అలిస్సా హీలీ (కెప్టెన్, వికెట్ కీపర్), కిరణ్ నవగీరే, చమరి అథపత్తు, గ్రేస్ హారిస్, శ్వేతా సెహ్రావత్, దీప్తి శర్మ, పూనమ్ ఖేమ్నార్, సోఫీ ఎక్లెస్టోన్, రాజేశ్వరి గైక్వాడ్, సైమా ఠాకూర్, అంజలి శ్రావణి.ముంబై ఇండియన్స్: హేలీ మాథ్యూస్, యస్తిక భాటియా(వికెట్ కీపర్), నాట్ స్కివర్ బ్రంట్, హర్మన్ప్రీత్ కౌర్(కెప్టెన్), అమేలియా కెర్, అమన్జోత్ కౌర్, పూజా వస్త్రాకర్, ఎస్ సజ్నా, షబ్నిమ్ ఇస్మాయిల్, హుమైరా కాజీ, సైకా ఇషాక్.యూపీ వారియర్స్: అలిస్సా హీలీ (కెప్టెన్, వికెట్ కీపర్), కిరణ్ నవగీరే, చమరి అథపత్తు, గ్రేస్ హారిస్, శ్వేతా సెహ్రావత్, దీప్తి శర్మ, పూనమ్ ఖేమ్నార్, సోఫీ ఎక్లెస్టోన్, రాజేశ్వరి గైక్వాడ్, సైమా ఠాకూర్, అంజలి శ్రావణి, డేనియల్ వ్యాట్, తహ్లియా మెక్గ్రాత్, లక్ష్మీ యాదవ్, బృందా దినేష్, పర్శవి చోప్రా, సోపదండి యశశ్రీ, గౌహర్ సుల్తానా.ముంబై ఇండియన్స్: హేలీ మాథ్యూస్, యస్తికా భాటియా(వికెట్ కీపర్), నాట్ స్కివర్ బ్రంట్, హర్మన్ప్రీత్ కౌర్(కెప్టెన్), అమేలియా కెర్, అమన్జోత్ కౌర్, పూజా వస్త్రాకర్, ఎస్ సజ్నా, షబ్నిమ్ ఇస్మాయిల్, హుమైరా కాజీ, సైకా ఇషాక్, ఇస్సీ వాంగ్, కీర్తన్ బాలకృష్ణన్, క్లోయి ట్రియోన్, ఫాతిమా జాఫర్, జింటిమణి కలితా, ప్రియాంక బాలా, అమన్దీప్ కౌర్.

# దేవుడిభూములనుకాపాడుకు దాం,రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల్ల చిన్నారెడ్డి

సంత స్థలం ప్రతి వ్యాపారస్తు ని హక్కు సంత స్థలా, విషయాని సీఎం రేవంత్ రెడ్డి చర్చిస్తాను
పెబ్బేరు మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపిద్దాం



శ్రీ ప్రస్థానం న్యూస్ :పెబ్బేరు,పెబ్బేరు పట్ట పరిధిలొ , చెలిమిళ్లకు చెందిన టీచర్ దొడ్ల దయానంద్ తండ్రి దొడ్ల పెద్ద శ్రీనివాసులు దశదిన కర్మ గురువారం, కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. మృతుడి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళర్పించారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులతో వారంతపు సంత స్థలం వివాదానికి సంబందించిన అంశలపై చర్చించారు. దేవుడి భూములు దేవుడికే చెందాలన్నారు. దేవుడి మన్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సంత స్థలం విషయంలో గత ప్రభుత్వం చేసిన తప్పిదలను సీఎం రేవంత్ రెడ్డితో చర్చించి సంత స్థలాన్ని కాపాడేందుకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. దేవదాయక శాఖ మంత్రి కొండా సురేఖ గతో సంత స్థలం విషయంపై చర్చిస్తామన్నారు. సంత స్థలాన్ని కాపాడి పూర్వవైభవం తీసుకొచ్చేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు కారుపాకుల వెంకట్రాములు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, పట్టణ కిసాన్ సెల్ అధ్యక్షులు జగదీశ్వర్ రెడ్డి, పాతపల్లి సర్పంచు రవీందర్ నాయుడు, కాంగ్రెస్ నాయకులు ఈశ్వర్ రెడ్డి, బుల్లెట్ రాముడు, దేవన్న గౌడ్, టైలర్ రాజు, రాజు గౌడ్, భరత్ కుమార్, గంధం అంజి, వడ్డె అంజి, ఖాసీం, మేఘా రెడ్డి, దయానంద్ తదితరులు ఉన్నారు.

## బివిఆర్ఐటీలో అట్టహాసంగా ప్రారంభమైన ఈ భాజా విద్యుత్ వాహనాల పోటీలు





నర్సాపూర్ (ప్రస్థానం ప్రతినిధి)నర్సాపూర్ పట్టణ సమీపంలోని బివిరాజ్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ భాజా విద్యుత్ వాహనాల పోటీలు బుధవారం అట్టహాసనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు ఆరవ తేదీ నుండి 11వ తేదీ వరకు వారం రోజులపాటు జరగనున్నాయి.ఈ పోటీలకు దేశంలోని 80 ఇంజనీరింగ్ కళాశాలలకు చెందిన 2400 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ సెక్రటరీ జాయిఫ్ రంజాన్ హాజరై పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సాపూర్ బి వి ఆర్ ఐటి ఇంజనీరింగ్ కళాశాల విష్ణు ఎడ్యుకేషన్ సొసైటీ ఈ పోటీలు నిర్వహించడం అభినందనీయం అన్నారు. ఈ భాజా సై ఇండియా 2024 17వ ఎడిషన్ విష్ణు మోటార్స్ స్పోర్ట్స్ సహకారంతో ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ పోటీలతో ఈ భాజావిభాగంలో ఇంజనీరింగ్ విద్యార్థుల్లో సృజనాత్మకత శ్రేష్టతను పెంపొందించడమే పోటీల లక్ష్యమన్నారు. ఈ పోటీలో దక్షిణ భారత దేశంలోనే మొదటి దన్నారు. ఆరు రోజులపాటు జరిగే ఈ భాజా పోటీలకు దేశంలోని వివిధ పరిశ్రమలకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొంటారని ఈ పోటీలలో ప్రతిభ కనబరిచి వారికి ఆయా పరిశ్రమల ప్రతినిధులు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారన్నారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రెసిడెంట్ ఇంజనీరింగ్ హీరో టాకీహారడే వ్యాపార కేంద్రం టెక్నాలజీ రోనాల్డ్ నిసర్ బి వి ఆర్ ఐ టి కళాశాల డైరెక్టర్ లక్ష్మీప్రసాద్ ప్రిన్సిపల్ డాక్టర్ సంజయ్ దూబే ఇండస్ట్రీ డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీ రిలేషన్స్ సతీష్ పరుచూరి మేనేజర్ బాపిరాజు ఏవోలు అశోక్ రెడ్డి సురేష్ అన్ని విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు

## సైన్స్ తోనే సమాజ పురోగతి.. విద్యార్థులు సైన్సులో రాణించాలి: నీలం మధు ముదిరాజ్ శ్రీ వైష్ణవి స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్ ప్రారంభం...




శ్రీ ప్రస్థానం న్యూస్ పటాన్చెరు (ప్రతినిధి నరేష్)సైన్స్ తోనే సమాజ పురోగతి సాధ్యమవుతుందని మనకు కావలసిన కొత్త పరిజ్ఞానాన్ని సృష్టించడంతో పాటు జీవన నాణ్యతను పెంచుతుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు.పటాన్చెరువు మండలం ఇస్నాపూర్ లోని శ్రీ వైష్ణవి హై స్కూల్ లో సైన్స్ ఎగ్జిబిషన్ ను ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు.ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ సైన్స్ ప్రమేయం లేకుండా ఈ విశాల విశ్వంలో ఏదీ లేదన్నారు. ఏ విషయం తీసుకున్నా ప్రత్యక్షంగానో, పరోక్షంగానో అది సైన్స్ తో సంబంధం ఉంటుందన్నారు. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే సైన్స్‌పై ఆసక్తి పెంచుకొని భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు.విద్యార్థుల నూతన ఆవిష్కరణకు రూపం దాల్చే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గడ్డం శ్రీశైలం, బురిగారి అంజీ రెడ్డి, సొసైటీ డైరెక్టర్ పెంటయ్య, రవి, రాఘవేంద్ర, మణికంఠ,రాజు, తన్వీర్, రహీమ్, అంతయ్య, నవీన్, విద్యార్థులు,తల్లిదండ్రులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీపీ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో జిన్నారం మండల పరిషత్ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



శ్రీ ప్రస్థానం న్యూస్ పటాన్చెరు (ప్రతినిధి నరేష్)సంగారెడ్డి జిల్లా జిన్నారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ రవీందర్ గౌడ్ మరియు ఎంపీడీవో వై అరుణ రెడ్డి. ఎంపీటీసీలు జానాబాయి లావణ్య నరేష్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు..ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ మండల స్థాయి గ్రామాల స్థాయి మహిళ ప్రభుత్వ ఉద్యోగులకు ముగ్గుల పోటీలు కుర్చీ ఆటల పోటీలు నిర్వహించి వారికి మొదటి ద్వితీయ బహుమతులు అందించి శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మహిళలకు అన్ని విధాల తమ సహకారం ఉంటుందని మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలని అన్నారు గత పదేళ్ల ముందు ప్రజలు ఎలా క్రమశిక్షణతో ఉండే వారో ఇప్పుడు కూడా పిల్లలు తల్లి మాటలే ఎక్కువ వింటారు కాబట్టి మీరే పిల్లలను క్రమశిక్షణతో ఉండేలా చూసుకొని మీలాగే అన్ని రంగాలలో ముందుండేలా వారిని ప్రోత్సహించాలని ఆయన అన్నారు ఎందుకంటే ఇప్పుడున్నటువంటి రోజుల్లో అనేక విధాలు అయినటువంటి ఎన్నో రకాల చెడు వార్తలు బయట వింటున్నామని అందుకే పిల్లలు తల్లి మాట ఎక్కువ అంటారు కాబట్టి వారికి మీరే క్రమశిక్షణ నేర్పాలని అన్నారు అలాగే మన దేశంలో మహిళ రాష్ట్రపతి, మహిళ గవర్నర్, మన ఎంపీడీవో కూడా మహిళల ఉండటం చాలా గర్వకారణమని అన్నారు అలాగే ఎంపీడీవో మాట్లాడుతూ రేపు మహిళా దినోత్సవం నాడు మహాశివరాత్రి సెలవు ఉండడంతో ఎంపీపీ రవీందర్ గౌడ్ గారిని అడగగానే ఈ కార్యక్రమాన్ని నిర్వహించినందుకు చాలా సంతోషంగా ఉందని ఆమె అన్నారు అలాగే ఐక్యరాజ్యసమితి మహిళలకు కూడా ప్రత్యేకంగా ఒక రోజు ఉండాలని వారు సాధించుకున్నవి వారు ప్రోత్సహించుకొనేలా ఉండటానికి మార్చి 8 ని మహిళా దినోత్సవంగా నియమించటం సంతోషమని ఆరోజు అందరితో కలిసి వేడుకలు జరుపుకోవడానికి మహిళలకు మంచి అవకాశం అని అందరితో కలిసి వేడుకలు అలాగే దేశంలోని మహిళలు 33 శాతం వారికి చదువుల్లో కానీ ఉద్యోగాల్లో కానీ రిజర్వేషన్ లో ప్రభుత్వం ఉద్యోగాలలో కల్పిస్తుందని కానీ జనాభా లెక్కల్లో




మాత్రం 50% మహిళలు ఉన్నారని అందరు అన్ని రంగాలలో ముందుకు సాగాలని ఇంకా మున్ముందు ఎన్నో విజయాలు సాధించాలని అన్నారు అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న వివిధ ఉద్యోగ మహిళలు ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎంపీపీ రవీందర్ గౌడ్ గారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గడ్డపోతారం ఎంపీటీసీ జనాభాయి. జిన్నారం ఎంపిటిసి లావణ్య నరేష్. ఐకేపీ ఆఖఓ నరేందర్. డాక్టర్ కోమలి. జిన్నారం యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు యనగండ్ల నరేందర్ ఎర్రవల్లి ప్రవీణ్ ఆశ వర్కర్లు ఐకెపి సిబ్బంది మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

# శివరాత్రికి ఏడుపాయల ముస్తాబు

### వనదుర్గామాతకు ఘనంగా జాతర
### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

మెదక్,మార్చి7 : మహాశివరాత్రి సందర్భంగా ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల జాతరకు భారీగా ఏర్పాట్లు చేశారు. ఇక్కడికి వేలాదిగా భక్తులు తరలి రానుండడంతో పెద్ద ఎత్తున ఉత్సవాలు జరుగతాయి. శివరాత్రిని పురస్కరించుకుని ఇక్కడ పెద్దఎత్తున జాతర జరగనుంది. ఏటా మహాశివరాత్రి సందర్భంగా ఏడుపాయలలో జాతర కన్నుల పండువగా నిర్వహిస్తారు. మూడు రోజులపాటు పెద్దఎత్తున జరిగే ఈ జాతరను ప్రభుత్వం రాష్ట్ర ఉత్సవంగా నిర్వహిస్తోంది. ఏడుపాయలలోని ఆలయం ఏడాది పొడుగునా నిత్యం దీపధూప నైవేద్యాలతో అలరారుతోంది. మంజీరా ఏడుపాయల్లో ఓ పాయ ఒడ్డున రాతిగుహలో వనదుర్గామాత కొలువై ఉంది. నల్లసరపు రాతితో చెక్కి, కొట్టొచ్చినట్టుండే అమ్మ రూపం ఆకట్టుకుంటుంది. భక్తుల సౌకర్యార్థం జాతర ప్రాంగణంలో మొత్తం పది



చోట్ల జల్లు స్నానాలకు ఏర్పాట్లు చేశారు.మహాశివరాత్రి మరుసటి రోజు సంప్రదాయం ప్రకారం వందకుపైగా ఎద్దుల బండ్లు, గుమ్మటాల బండ్లను జాతర ప్రాంగణంలో వూరేగిస్తారు. ఈ బండ్ల వూరేగింపు రసరమ్యంగా సాగుతుంది. మూడో రోజు రథోత్సవంతో ఉత్సవాలు ముగుస్తాయి. రాష్ట్ర ఉత్సవం కావడం, లక్షలాదిగా భక్తులు తరలిరానుండడాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లా అధికార యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేసింది. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేసారు. గలగలపారే మంజీరా నదీ పాయల్లో పుణ్యస్నానాలు చేసి, కోరిన కోర్కెలు తీర్చే శక్తిగా కీర్తించే వనదుర్గామాతను దర్శించుకుని తరిస్తారు. దుర్గామాత ఆలయం ముందు జల్లు స్నానాలకోసం ఏర్పాటు చేసిన పైపులకు మరమ్మతులు చేయించి నీటి సరఫరా కోసం మోటార్లు బిగించారు. తాగునీటి వసతి, మరుగుదొడ్ల సౌకర్యాన్ని గ్రామీణ నీటి సరఫరా విభాగం ఆధ్వర్యంలో చేపట్టారు. భక్తులు పెద్దసంఖ్యలో తరలిరావడాన్ని దృష్టిలో ఉంచుకుని జాతర ప్రాంగణంలో తాత్కాలిక మరుగుదొడ్లను ఏర్పాటు చేసారు. లక్షల్లో భక్తులు వచ్చే అవకాశం ఉండడంతో ప్రాంగణంలో పరిశుభ్రత నెలకొల్పేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయకుండా ఉండేందుకు చెత్తకుండీలు ఏర్పాటు చేసారు. తక్షణమే తగిన వైద్య సేవలు అందించేందుకు వీలుగా ఒక ప్రధాన శిబిరంతోపాటు పది చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేసారు. ఏడుపాయలకు హాజరయ్యే భక్తులకు ఇబ్బందులు రాకుండా చర్యలు చేపట్టినట్లు ఆలయ కమిటీ తెలిపింది. మహిళలు బట్టలు మార్చుకోవడానికి తాత్కాలికంగా షెడ్లను ఏర్పాటు చేస్తామన్నారు. భక్తులకు క్యూలైన్లలో తాగు నీటిని అందించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. సికింద్రాబాద్, నారాయణఖేడ్, జహీరాబాద్, హైదరాబాద్ తదితర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సులను ఆర్టీసీ వారు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

# పసుపు ధరలపై రైతుల ఆందోళన

### గిట్టుబాటు ధరల కోసం చూపు
### ఎంపి ధర్మపురి హామీతో ఊరట

నిజామాబాద్,మార్చి7: నిజామాబాద్ పసుపు మార్కెట్‌పై వ్యవహారం ఎటూ తేలకపోవడం, పసుపు బోర్డు ప్రకటించినా అది తనపనిని చేయకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. అయితే ఎగుమతులు పెరుగుతున్నాయని, తొందరపడి అమ్ముకోవద్దని ఎంపి ధర్మపురి అర్వింద్ సూచించారు. పసుపుబోర్డుతో మేలు జరుగుతుందని అన్నారు. అయితే నిజామాబాద్ జిల్లాతోపాటు జగిత్యాల, నిర్మల్ జిల్లాల నుంచి వేల పసుపు బస్తాలను తీసుకొస్తున్న రైతుల సమస్యలను పట్టించుకునే వారే లేకుండా పోయారు. మద్దతు ధర, ఇతర సమస్యను తీర్చేవారే కరువయ్యారు. పసుపు రైతులను ఏళ్ల తరబడి ఎన్నికలకు అస్త్రాలుగా వాడుకొని లబ్ది పొందిన నేతలు పసుపు ధరపై పట్టించుకోవడం లేదు. దీంతో ఇటీవల మద్దతు ధరలకోసం జగిత్యాలలో పసుపు రైతులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. నిజామాబాద్ మార్కెట్ లో పసుపు ధర రోజురోజుకూ తగ్గుతోంది. ఏళ్ల తరబడి సాగుచేస్తున్న రైతులకు ఈ యేడు వచ్చినంత తక్కువగా ఏ సంవత్సరం రాలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు కొనుగోళ్లపై దృష్టి సారించకపోవడం వల్ల ధర పెరగలేదు.

## విద్యార్థులకు ప్యాడ్స్ పెన్స్ పంపిణీ చేసిన ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు ప్రభు లింగం




నర్సాపూర్ (ప్రస్థానం ప్రతినిధి)హత్నూర మండలం కొన్యాల గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్,పెన్నుల పంపిణీ చేసిన ఎన్ ఎస్ యు ఐ నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు సిహెచ్ ప్రభులింగం ఈ సందర్భంగా ప్రభు లింగం మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదువుకుని మంచి మార్కులు తెచ్చుకొని మన గ్రామానికి నర్సాపూర్ నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.విద్యార్థులకు ఎటువంటి సమస్యలు ఉన్న ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షులు (ఎమ్మెల్సీ) వెంకట్ నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు ఎన్ ఎస్ యు ఐ మెదక్ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్ సహకారంతో నర్సాపూర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి విద్యార్థికి ఎల్లప్పుడూఅండగా ఉంటానని తెలియజేశారు. కార్యక్రమంలో వివిధ మండలాల ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు టీం ఏ ఆర్ ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ సాయి స్కూల్లో పిల్లల వార్షికోత్సవం





పాపన్న పేట (శ్రీ ప్రస్థానం న్యూస్) : -- పాపన్న పేట మండలంలోని నార్సింగ్ శ్రీ సాయి స్కూల్ లో వార్షికోత్సవం సందర్భంగా పిల్లలు ఆట పాటలతో సందడి చేశారు.చిన్నపిల్లలు ఆడవాళ్ళ గొప్పతనం గురించి "మగువా ఓ మగువా లోకానికి తెలుసా ని విలువా" అనే పాటకి, బలగం సినిమాలోని "ఊరు పల్లెటూరు"పాటకి, పిల్లలంతా నృత్యంతో అందరికీ ఆడపిల్ల బాధలు,భాద్యతలను వాల్ల నృత్యంతో గుర్తు చేశారు. అలాగే భరతనాట్యం,కూచిపూడి నృత్యం,దేశభక్తి మారియు సినిమా పాటల తో ఆనందంగా వార్షికోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు.సందర్భంగా మొదటి బహుమానం, ద్వితీయ బహుమానం, తృతీయ భాహుమనం ఇవ్వడం జరిగింది. ఉపాధ్యాయ బృందం కూడా పాల్గొన్నారు.

## ఎంజీబీఎస్ - ఫలక్‌నుమా మధ్య మెట్రో మార్గానికి శుక్రవారం శంకుస్థాపన

హైదరాబాద్ : ఎంజీబీఎస్ ఫలక్‌నుమా మధ్య మెట్రో మార్గానికి ఫారుక్‌నగర్ బస్‌డిపో వద్ద సీఎం రేవంత్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేయనున్నారు. ఎంజీబీఎస్ ఫలక్‌నుమా మధ్యలో 5.5 కిలోమీటర్ల మేర మెట్రో నిర్మాణం జరగనుంది.దారుల్‌షిఫా నుంచి ఆలియాబాద్ మీదుగా సాగే ఈ మార్గంలో సాలార్‌జంగ్ మ్యూజియం, చార్మినార్, శాలిబండ, ఫలక్‌నుమా వద్ద 4 మెట్రో స్టేషన్లు ఉంటాయి. పాతబస్తీ కారిడార్‌లో రోడ్ల విస్తరణ వల్ల మొత్తం 1,100 ఆస్తులు ప్రభావితమవుతాయని ఎన్వీఎస్ రెడ్డి పేర్కొన్న విషయం తెలిసిందే. మాస్టర్ ప్లాన్ ప్రకారం ఈ మార్గంలోని ప్రతి మెట్రో స్టేషన్ వద్ద 120 అడుగులు, మిగిలిన ప్రాంతాల్లో 100 అడుగుల విస్తీర్ణంతో రోడ్లు ఉండేలా డిజైన్ చేసినట్టు చెప్పారు. మెట్రోరైల్ రెండో దశలో



నాగోల్-శంషాబాద్ ఎయిర్‌పోర్టు మార్గంలో చాంద్రాయణగుట్ట వద్ద అనుసంధానిస్తామని వివరించారు. చాంద్రాయణగుట్ట వద్ద మేజర్ ఇంటర్‌చేంజ్ స్టేషన్‌ను నిర్మించాల్సి ఉంటుందని తెలిపారు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757